# ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం: రేగా





మణుగూరు: ముత్యాలమ్మనగర్‌లో ప్రచారం చేస్తున్న రేగా కాంతారావు, పినపాక: మారేడుగూడెంలో ఎమ్మెల్యే రేగా సతీమణి సుధారాణి, అశ్వాపురం: ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు టౌన్, అక్టోబర్ 30: పినపాక నియోజక వర్గ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలమ్మనగర్‌లో రేగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందించి రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడవ సారి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. పినపాకకు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఆదర్శవంతమైన్నా నియోజకవర్గంగా తీర్చిదితానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమరం జంపేశ్వరి, జావీద్, మేకల రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజుపేటలో..**

పట్టణంలోని రాజుపేటలో బీఆర్‌ఎస్ నాయకులు పర్యటించి బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, కీసర శ్రీనివాసరెడ్డి, బానోత్ రమేశ్, రాజారాం, మహిళా కార్యకర్తలు ముణెమ్మ, కల్యాణి పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: రేగా**

అశ్వాపురం, అక్టోబర్ 30: బీఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కుమ్మరిగూడెం, బట్టీలగుంపు, మిట్టగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేనివిధంగా బీఆర్‌ఎస్ పాలనలో పల్లెలన్నీ ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ నాయకులు కేవలం ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ఎద్దేవాచేశారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి రేగాను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ అందులోని అంశాలను వివరించారు.

**సారపాకలో..**

సారపాక, అక్టోబర్ 30: మండలంలోని కోయగూడెం, తాళ్లగొమ్మూరు, సారపాక, ఇరవెండి, మోతే పట్టీనగర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం నాయకులు ఇంటింటికెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి అందులోని అంశాలను ఓటర్లకు వివరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రేగాకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొనకంచి శ్రీనివాసరావు, తుపాకుల రవికుమార్, బెజ్జంకి కనకాచారి, తిరుపతి ఏసోబు, బాలి శ్రీహరి, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, యూత్ నాయకులు పూర్ణ, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, లక్ష్మణ్, కోటమర్తి వెంకటేశ్వర్లు, యాకూబ్‌పాషా, రాజు, నిరంజన్, సజ్జు, తాటికాయల సతీశ్, ఉప్పునూరు ప్రభాకర్, ఈతకోటి చందు, బలరామ్, నాసిక్‌పాషా, ఇలియాజ్ ఖాసీం పాషా, కొండేటి సాయి పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో ఎస్సీ కాలనీ యువత చేరిక**

సారపాక, అక్టోబర్ 30: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి యువత స్వచ్ఛందంగా చేరారు. సారపాకలోని ఎస్సీ కాలనీకి చెందిన యువత సొసైటీ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీశ్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రావులపల్లి అనుదీప్, రావులపల్లి పవన్, చంద్రశేఖర్, వంశీ, దీక్షిత్, చంద్రశేఖర్, నాగశేషు, నాగేంద్రబాబు, చరణ్‌కుమార్, నంద్రు నాగేంద్రబాబు, కేసుపాక వెంకటేశ్వర్లు, కోంద్రు ప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మణుగూరులో..**

మణుగూరు టౌన్, అక్టోబర్ 30: పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోసం అందరూ కృషిచేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబర్ సానికొమ్ము శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గిరిజనభవన్‌లో పినపాక నియోజకవర్గ అసంఘటిత కార్మిక సంఘాల అధ్యక్షుడు కత్తి రాము అధ్యక్షతన కార్మిక సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో రేగా నాయకత్వంలో ప్రభుత్వ పథకాల ద్వారా అన్ని వర్గాల వారు లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం తీసుకువచ్చిన కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికెళ్లి బీఆర్‌ఎస్ అమలు చేసిన పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటువేసి ముఖ్యమంత్రి కేసీఆర్, రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అన్నివర్గాల కార్మిక సంఘ నాయకులు మధుబాబు, మల్లెల రామయ్య, తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ, బదావత్ రమేశ్, జాల నాగరాజు, యర్రోజు రాము, గుంటక అనిల్, గుజ్జా నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

**మోరంపల్లిబంజర్‌లో..**

బూర్గంపహాడ్, అక్టోబర్ 30: పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావును అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని మోరంపల్లిబంజర్ మామిడిచెట్ల బజారులో ఓటర్ల ఇంటికెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి అందులోని అంశాలను వివరించారు. రేగా చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో లక్ష్మీపురంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ప్రచారంలో నాయకులు చేతుల పెద్దవీర్రాజు, చిన్నపరెడ్డి, రాంరెడ్డి, బత్తుల కొండారెడ్డి, శేఖర్, చంద్రశేఖర్, సతీశ్, నర్సింహారావు పాల్గొన్నారు.

**చొప్పాల గ్రామంలో..**

కరకగూడెం, అక్టోబర్ 30: మండలంలోని చొప్పాల గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావుతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య అన్నారు. బీఆర్‌ఎస్‌ను పార్టీని మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, కారుగుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, సతీశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

**మారేడుగూడెంలో రేగా సతీమణి ప్రచారం**

పినపాక, అక్టోబర్ 30: మండలంలోని మారేడుగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి సుధారాణి పర్యటించారు. గ్రామస్తులను కలిసి కారు గుర్తుపై ఓట్లు వేసి రేగా కాంతారావు గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో మాజీ సర్పంచ్ అరెం యల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతని ఇంటికెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతపంటి సత్యం, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**జానంపేటలో..**

పినపాక, అక్టోబర్ 30: పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని జానంపేట గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి రేగాను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ భద్రయ్య, సర్పంచ్ బాడిశ మహేశ్, నాయకులు కామేశ్వరరావు, శివాజీరాజు పాల్గొన్నారు.






బూర్గంపహాడ్: మోరంపల్లిబంజర్ మామిడిచెట్ల బజారులో; సారపాక: కోయగూడెంలో .. , మణుగూరు టౌన్: బీఆర్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు, కరకగూడెం: చొప్పాలలో..



పినపాక: జానంపేటలో..



బూర్గంపహాడ్: లక్ష్మీపురంలో..



సారపాక: బీఆర్‌ఎస్‌లో చేరిన యువతతో నాయకులు



మణుగూరు టౌన్: రాజుపేటలో..

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ రేగా పరామర్శ



కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రేగా

అశ్వాపురం, అక్టోబర్ 30: మండలంలోని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన ఇర్పా రాములు ఇటీవల మృతిచెందగా ఆయన ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. బట్టీలగుంపునకు చెందిన మట్టా ప్రసాద్, మిట్టగూడెంకు చెందిన కుంజా రామారావు, పాయం మంగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన వారి ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల కృష్ణార్జున్, కొర్సా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 2న టీబీజీకేఎస్ జనరల్‌బాడీ సమావేశం




మాట్లాడుతున్న టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు వూకంటి ప్రభాకర్‌రావు

మణుగూరు టౌన్, అక్టోబర్ 30: నవంబర్ 2న టీబీజీకేఎస్ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు వీ ప్రభాకర్‌రావు తెలిపారు. సోమవారం పీవీ కాలనీలోని జయశంకర్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరుగనున్న అసెంబ్లీ, సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండా విజయకేతనం ఎగురవేసేందుకు కార్మిక వర్గాన్ని చైతన్య పరచి సమన్వయ దిశగా అడుగులు వేసేందుకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. సమావేశానికి అతిథులుగా మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, నాయకులు మిరియాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, హాజరవుతారన్నారు. సమావేశానికి ఏరియాలోని అన్ని గనుల, డిపార్ట్‌మెంట్ల పిట్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు, నాయకులు, కార్యకర్తలు, ఉ ద్యోగులు, కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, వెంకటేశ్వరరెడ్డి, బానోత్ కృష్ణ, అశోక్, అన్ని గనుల ఫిట్ సెక్రటరీ, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మణుగూరు టౌన్, అక్టోబర్ 30: భద్రాచలం డిపో డ్రైవర్ నాగేశ్వరరావుపై ఖమ్మంలో దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) మణుగూరు డిపో కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్ హారన్ కొట్టాడని 14మంది దుండగులు దాడి చేసి విచక్షణారహితంగా కొడుతూ, పరుష పదజాలంతో దూషించిన దుండగులపై చర్యలు తీసుకుని కార్మికులకు అండగా నిలబడాలన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఆర్టీసి కార్మికులపై దుండగుల దాడులను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.